క్లుప్తంగా

రికార్డుల పరిశీలన

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి కొర్నేలియస్ శుక్రవారం పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో తక్షణమే చేపట్టాల్సిన పనులపై పంచాయతీ కార్యదర్శి పన్నీరు మధుసూదన్‌తో చర్చించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు.

ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు

జనగామ రూరల్: ఎన్నికల హామీలో భాగంగా మండలంలోని పెంబర్తికి ఇచ్చిన హామీ మేరకు సొంత ఖర్చులతో బస్టాండ్ నిర్మాణం, 10 మందికి ఉచిత వైద్యం అందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం గ్రామస్తులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ ఆవిర్భావ దినోత్సవం

లింగాలఘణపురం: ఉపాధి హామీ పథకం ప్రారంభించిన ఫిబ్రవరి 2 సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూలీలు కేక్‌కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి పోటీలు

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(చెర్ల)లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనపై మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి సిహెచ్.ఉపేందర్ తెలిపారు. నిర్దేశిత 11 అంశాలపై ప్రతిభ కలిగిన ఆయా పాఠశాలల విద్యార్థులను అధిక సంఖ్యలో తీసుకరావాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

నేడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

పాలకుర్తి టౌన్: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు కోరారు.

చిత్రలేఖనం పోటీల్లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ వారు హన్మకొండలో ఈనెల 1న ‘పర్యావరణ పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర’ అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఘన్‌పూర్ కేజీబీవీకి చెందిన సీహెచ్.తేజస్వి ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ రేణుక తెలిపింది.హనుమకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో 7 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ చాటడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తేజస్విని, గైడ్ టీచర్లు మానస, సుధను ఎస్ఓ అభినందించారు.

నర్సింహులు ఆశయాలను కొనసాగిద్దాం



నర్మెట: స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు కామ్రేడ్ ఇరుగు నర్సింహులు ఆశయ సాధనకు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం అన్నారు. సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సింహులు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ఇరుగు కృష్ణమూర్తి, శ్రీధర్, రామస్వామి, ఆంజనేయులు, రమేష్, క్రాంతికుమార్, గట్టయ్య, భిక్షపతి, రాజు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

పాలకుర్తి టౌన్: పాలకుర్తికి చెందిన గుంటుపల్లి కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య 50 కిలోల బియ్యంను అందజేశారు. అనారోగ్యంతో కమ్మగాని సోమయ్య తల్లి మృతి చెందింది. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. వారి వెంట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, కుమార్, దండయ్య, సునీల్, యాకూబ్‌లు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఓపెన్ జిమ్‌ను, బాలవికాస సంస్థ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జెడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాలయాపన చేయరాదన్నారు. అలాగే ప్రతి రోజు జిమ్‌కు వెళ్లి ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది రైతులు వరినాట్లు వేశారని ఆ పంటలకు గోదావరి నీరుతోనే పారడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలను వదలడానికి మంత్రులలో మాట్లాడానని అన్నారు. గతేడాది జనగామలో 249 చెరువులకు 157 చెరువులు నింపి సమృద్ధిగా సాగునీరు అందించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా నేరుగా కలువాలని సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. నీలిమా ఆసుపత్రిలో ఉచిత చికిత్సను ఈ ప్రాంత ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గెలుపొందిన తర్వాత తొలిసారి గ్రామానికి వచ్చిన ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు.

కెపాసిటర్లు అందజేత

మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి అందించిన కెపాసిటర్లను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రైతులకు పంపిణీ చేశారు. గతంలో 3వేల కెపాసిటర్లు, ప్రస్తుతం 2600 కెపాసిటర్లను శ్రీనివాస్‌రెడ్డి అందించారని, వీటి విలువ దాదాపు రూ. 30 లక్షల వరకు ఉంటుందన్నారు. అన్నారు. అందరూ తమ వ్యవసాయ బావుల వద్ద స్టాటర్లకు ఈ కెపాసిటర్లను బిగిస్తే మోటర్లకు శ్రీరామరక్షలా పని చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, ఎంపీటీసీ చల్ల సక్కుబాయి, వేణు, మాజీ సర్పంచ్ భవాని, సతీష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, స్వామి, జిల్లా నాయకులు ఇర్రి రమణారెడ్డి, శశిధర్‌రెడ్డి, కృష్ణంరాజు, చంద్రారెడ్డి, శ్రీనివాస్, రాజు, పలువురు పాల్గొన్నారు.

మల్టీజోన్‌లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



మాట్లాడుతున్న జయప్రకాష్

స్టేషన్‌ఘన్‌పూర్: మల్టీజోన్‌లో నిలిచిపోయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్‌అసిస్టెంట్ల పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఘన్‌పూర్‌లో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గజ్జెల్లి రాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన యూటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది ఫిబ్రవరిలో మొదలైన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియలు పలు అవాంతరాల మధ్య కొనసాగాయన్నారు. అనివార్య కారణాలతో మల్టీజోన్-2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. దాంతో స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, ఎస్‌జీటీల పదోన్నతుల ప్రక్రియ నిరవధికంగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, తాడూరి సుధాకర్, గజ్జెల్లి రాజు, నీల కంఠం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యవిద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



జనగామ రూరల్ : ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు చదువుతో పాటు నైపుణ్య, స్వీయరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా బాలికాధికారి గౌసియా బేగం అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబర్తి మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో గత పది రోజుల నుంచి నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ అనే కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీసీఓ ఎం.అనిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో వారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థినులు కరాటే వంటి శిక్షణ పొందాలని ఓవరాల్ డెవలప్‌మెంట్ కావాలని అన్నారు. ఎంజేపీ ప్రిన్సిపాల్స్ ఎస్‌వీఎస్ చారి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

సర్పంచ్‌ల కృషి మరువలేనిది

జఫర్‌గఢ్: గ్రామాలాభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి మరువలేనిదని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పని చేశారన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో పల్లె ప్రగతిద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. చేసిన పనులకు ప్రస్తుత ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించి సర్పంచ్‌లను ఆదుకోవాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు



జఫర్‌గఢ్ : కూనూర్‌లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి



దేవరుప్పుల : ధర్మాపురంలో మాజీ సర్పంచ్, ప్రత్యేకాధికారికి సన్మానం చేసిన స్థానికులు

జఫర్‌గఢ్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. జఫర్‌గఢ్ మేజర్ జీపీకి ప్రత్యేక అధికారిగా డాక్టర్ మనోహర్ బాధ్యతలు స్వీకరించగా కూనూర్‌లో ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, తిడుగు, సాగరం గ్రామాల్లో తహసీల్దార్ ఆంజనేయులు ప్రత్యేక అధికారులుగా తమ బాధ్యతలు తీసుకున్నారు. వీరితో పాటు ఆయా గ్రామాల్లో నియమితులైన ప్రత్యేక అధికారులు కూడా తమ బాధ్యతలు స్వీకరించారు.

తరిగొప్పుల: మండలకేంద్రంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, బొంతగట్టునాగారం, బొత్తలపర్రె, భోజ్యాతండాకు తహసీల్దార్ కిష్టయ్య, కొత్త తండా, జాలుబాయితండాలకు ఎంపీఓ ఆగా మిస్బా ఆలాం, అక్కరాజుపల్లి , పోతారం గ్రామాలు ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, మాన్‌సింగ్‌తండా, వాచ్యాతండాలకు పీఆర్‌ఏఈ బాబురావు, సోలిపూర్, అంకుషాపూర్‌కు మిషన్ భగీరథ ఇన్‌ఫ్రా ఎంబీఏఈఈ నాగరాజు, నర్సాపూర్, మరిపూరంకు ఇరిగేషన్ ఏఈ శశికళ, అబ్దుల్‌నాగారానికి మండల పశువైద్యాధికారి ప్రియాంక బాధ్యతలు స్వీకరించారు.

రఘునాథపల్లి: రఘునాథపల్లికి డిస్టిక్ కోఆపరేటర్ అధికారి రాజేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణపురం గ్రామాలకు తహసీల్దార్ యుగేందర్, ఖిలాషాపూర్, మండలగూడెం, పాట్టిగుబ్బటితండాకు వెటర్నరి అధికారి డాక్టర్ దీపక్‌కుమార్, కంచనపల్లికి డీసీఎస్ఓ రోజారాణి, శివాజీనగర్, ఇతర గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా శుక్రవారం తలు చేపట్టారు. గ్రామాలకు వచ్చిన ప్రత్యేకాధికారులను గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.

బచ్చన్నపేట : మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పదవీ బాధ్యతలను చేపట్టగా వారిని శాలువాలతో సన్మానించారు. మండల స్పెషలాఫీసర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మండలంలోని 26 జీపలకు 10 మంది స్పెషలాఫీసర్లను నియమించామన్నారు. సిహెచ్.విద్యాకర్‌రెడ్డి (ఆలింపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి) వినోద్‌కుమార్ (బచ్చన్నపేట), రఘురామకృష్ణ (తమ్మడపల్లి, నక్కవాని గూడెం), జి. రాజు (రామచెంద్రాపూర్, ఇటుకాలపల్లి, గోపాల్‌నగర్) పలు గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పాలన కొనసాగిస్తామని తెలిపారు.

దేవరుప్పుల : గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవి గడువు ముగియడంతో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకూ బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామాల్లో గ్రామ కార్యదర్శుల సమక్షంలో సర్పంచ్‌లు బాధ్యతలు అప్పగించగా స్థానికులు ఇరువురిని ఘనంగా సన్మానించారు. 32 గ్రామాల్లో ప్రత్యేకాధికారులుగా ఎంపీడీఓ ఉమామహేశ్వర్, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీఓ సురేష్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఇఇ శ్రీనివాస్, ఏఇలు విద్యాసాగర్, శ్రీనివాసులు, వెటర్నటీ డాక్టర్ సింధుప్రియ, అసిస్టెంటు లేబర్ అధికారి కుమారస్వామి, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ ఎడి చాడేశ్వరీలు కేటాయించిన గ్రామాల్లో బాధ్యతలు తీసుకున్నారు.

పాలకుర్తి: మండలంలో 36 గ్రామ పంచాయతీలకు 13 మంది అధికారులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ వెంకటేశంకు దర్దేపల్లి, తుమ్మ సముద్రం తండా, పెద్ద తండా(కె)లకు బాధ్యతలు చేపట్టారు. ఇతర గ్రామాలకు డీఈ, ఏఈలు బాధ్యతలు చేపట్టారు.

లింగాలఘణపురం: మండలంలోని 21 పంచాయతీల్లో శుక్రవారం స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో ఎంపీఓ మల్లికార్జున్, వనపర్తిలో పీఆర్ ఏఈ శ్రీనివాసు, మాణిక్యాపురంలో ఎంపీడీఓ సురేందర్, జీడికల్‌లో పశువైద్యాధికారి అనిత, నెల్లుట్లలో కే.ఆర్.లత, నవాబుపేటలో తహసీల్దార్ వినయలత, క్లజంలో భగవాన్‌రెడ్డి, కుందారంలో ఏఓ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు.



లింగాలఘణపురం : వనపర్తిలో స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఏఈ శ్రీనివాస్



రఘునాథపల్లి : కంచనపల్లిలో ప్రత్యేకాధికారిని డీసీఎస్ఓ రోజారాణిని సత్కరిస్తున్న గ్రామస్తులు

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి



నర్మెట: పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని బీజేపీ అసెంబ్లి కన్వనర్ బల్లా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. స్థానికంగా సాధారణ ఓటు హక్కు కలిగిన ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మండలకేంద్రంలో ఓటరు నమోదు కార్యక్రమం శుక్రవారం చేపట్టినట్లు చెప్పారు. 2020 నవంబర్‌కు ముందుగా ఉత్తీర్ణులైన పట్టభద్రులు ఈనెల 6లోగా ఫాం 18 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొన్నె రాజు, ప్రధాన కార్యదర్శి బైకాని రంజిత్, కార్యదర్శి సిద్ధులు, దళిత మోర్చా అధ్యక్షుడు కొమురెల్లి, గోపాలాచారి, బీజేవైఎం మండల పాధ్యక్షుడు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు ప్రభాకర్, శివ, కిషన్, మహేష్,పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ ఇవ్వాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ను ప్రోత్సహిస్తూ డెయిరీ ఫామ్‌లకు ఉచిత విద్యుత్ అందించాలని తెలంగాణ విజయ డెయిరీ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధి గ్రామాల్లో పాడిరైతులు వ్యవసాయ బావులు, ఇళ్ల వద్ద పాడి పశువులను కడిగేందు కు దాదాపు 15 నుంచి 20 నిమిషాల పాటు వ్యవసాయానికి అందిస్తున్న ఉచిత కరెంటు వాడుతున్నారని పేర్కొన్నారు. అయితే విద్యుత్ అధికారులు అత్యుత్సాహంతో రైడ్‌ల పేరిట తిరుగుతూ పాడి రైతులకు జరిమానా వేస్తున్నారని, ఈ విషయమై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆలోచించాలని కోరారు. సమావేశంలో పాడిరైతులు గాండ్ల రాజు, నీల సోమన్న తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఏడీ కొండల్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,గ్రామాభివృద్ధిలో అధికారులు, సిబ్బంది బాధ్యతగా సమన్వయంతో పనిచేయాలని ల్యాండ్ సర్వే ఏడీ, శివునిపల్లి ప్రత్యేక అధికారి కొండల్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివునిపల్లికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏడీ జీపీ కార్యాలయంలో శుక్రవారం జీపీ అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఈఓ తిరునగరి శ్రీకాంత్ ఏడీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సత్వర చర్యలు చేపట్టాలని, నిబంధనల మేరకు గ్రామాభివృద్ధియే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుమలత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ శివారులోని ఓ మహిళకు చెందిన వ్యవసాయ భూమిలోకి కొందరు వ్యక్తులు ప్రవేశించి ఫెన్సింగ్, పత్తిపంటను ధ్వంసం చేయడంపై శుక్రవారం కేసు నమోదైంది. ఎస్సై చాగర్ల రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా దేవగిరిపట్నంకు చెందిన తుమ్మ శారీలమ్మకు మండలంలోని నిడిగొండలో సర్వేనంబర్ 538 /ఈ/1లో 1.30 ఎకరాల భూమి ఉంది. దాని చుట్టూ కడీలు నాటి ఫెన్సింగ్ చేసి పత్తి పంటు సాగుచేస్తుంది. బుధవారం బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి భూమి వద్దకు వెళ్లి చూడగా ఫెన్సింగ్, కడీలు ధ్వంసం చేయడంతో పాటు అందులోని పత్తిపంట పాడు చేసి ఉంది. రూ 2 లక్షలకు పైగా నష్టం చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు కడీలు, ఫెన్సింగ్, పత్తి పంట ధ్వంసం చేసిన సాధిక్‌అలీ, శంకర్, నర్సిరెడ్డి, ఎండీ గౌస్, రాజుతో పాటు పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే ఈ వ్యవసాయభూమి తమకు విక్రయించి తిరిగి ఆ భూమి తమదేనంటూ మోసం చేస్తున్నారని లక్ష్మినర్సిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

● ఏసీపీ శ్రీనివాసరావు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికట్టేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అక్రమంగా మద్యం విక్రయించి మొదటిసారి దొరికితే బైండోవర్ చేస్తామని, మళ్లీ విక్రయాలు చేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. యువత సన్మార్గంలో నడవాలని, గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు



దాడుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న మారపాక కరుణాకర్ షాపులో శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ.1,18,530 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాటికొండలో కరుణాకర్ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు దాడి చేసి అతడి షాపులో నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని కరుణాకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరికృష్ణ తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్, ఎస్సై నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

● జిల్లా విద్యాధికారి రాము



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న డీఈఓ రాము

రఘునాథపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రాము సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనం, పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. తరగతి గదికి వెళ్లి పదోతరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలను ఉపాధ్యాయులు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సీఆర్‌పీ కనకయ్య ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

జనగామ రూరల్: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం నిర్వహించిన పరీక్షలకు జనరల్ విద్యార్థులు 433 మందికి 435, ఒకేషన్ 536 మందికి 476, మధ్యాహ్నం పరీక్షలకు జనరల్ విద్యార్థులు 337 మందికి 330, ఒకేషనల్ 501 మంది 475 మంది హాజరైనట్లు పరీక్షల కన్వీనర్ బైరీ శ్రీనివాస్ తెలిపారు. ఘన్‌పూర్‌లోని సాయి వివేకానంద ఒకేషనల్ కళాశాల, పాలకుర్తి సోషల్ వేల్ఫేర్ కళాశాలను సందర్శించారు.

అదనపు 33కేవీ విద్యుత్ లైన్ ప్రారంభం



సబ్‌స్టేషన్‌లో ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీఈ హుస్సేన్‌నాయక్

జఫర్‌గఢ్ : మండలంలోని ఓబులాపూర్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన అదనపు 33కేవీ విద్యుత్ లైన్‌ను డీఈ హుస్సేన్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పరిధిలో లోఓల్టేజీ సమస్యను శాశ్వతంగా నివారించడంతో పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు అదనపు 33కేవీ విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో ఒకవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన వెంటనే మరోవైపు నుంచి విద్యుత్ సరఫరాను పొందే అవకాశం ఉంటుందన్నారు. దీంతో ఈ ప్రాంత రైతులతో పాటు గృహవినియోగదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, రైతుల సహకారంతో అదనపు విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈ విశ్వసాహితి, సబ్ ఇంజనీర్ రాంబాబు, లైన్‌మెన్ అన్వర్‌పాషా, ఫోర్‌మెన్ తిరుపతి, లైన్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి, జేఎల్ఎం గుర్రపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్, పాలకవర్గానికి సన్మానం



జనగామ : సన్మానం పొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు



చిల్పూరు: సన్మానం పొందిన సర్పంచ్, వార్డు సభ్యులు

జనగామ: ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో వారికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ స్వాగతం పలికారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శాలువాలతో సత్కరించా రు. కార్యక్రమంలో నాయకులు, తాజా మాజీ సర్పంచ్‌లు నర్సింగరాజు, నిర్మల శ్రీని వాస్‌రెడ్డి, శ్రీలత శ్రీధర్‌రెడ్డి,అనిల్, ఉపేందర్ రెడ్డి, నాగయ్య, రవీందర్, శివరాజ్, ఇందిరా కిష్టస్వామి, కౌన్సిలర్ కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డుసభ్యులకు వీడ్కోలు సమావేశం, ఘనసన్మానం చేశారు. ప్రత్యేకాధికారి, ఎంపీఓ మధుసూదన్, ఎంపీటీసీ ఉమసమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి తౌటి శశిధర్‌రెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సుదర్శన్, యాదగిరి, దామోదర్, నీల రాజు తదితరులు సర్పంచ్ లింగారెడ్డి, వార్డు సభ్యులను సన్మానించారు.

నీటి శుద్ధీకరణపై అవగాహన

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లిలో రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలవికాస నీటి శుద్ధీకరణ పథకంపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. బాలవికాస సంస్థ నిర్వాహకుడు బాలమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగడానికి వాడుతున్న బోర్‌నీటిని పరీక్షించగా అందులో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉందని తేలిందన్నారు. రెయిన్‌బో యూత్ గ్రామస్తులకు స్వచ్ఛమైన నీరు అందించాలనే దిశగా కృషిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, కేశం రమేష్, యాదగిరి, శ్రీనివాస్, జొన్నగోని కిష్టయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.